క్లుప్తంగా

అభివృద్ధిపై దృష్టి సారించండి



రికార్డులు పరిశీలిస్తున్న ఈఓఆర్డీ మద్దిలేటిస్వామి

మద్దికెర : స్థానిక మేజర్ పంచాయతీలో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి మరిన్ని పనులు చేపట్టడంపై దృష్టి సారించాలని ఈఓఆర్డీ మద్దిలేటిస్వామి సూచించారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పన్నులు చెల్లించిన వారికి చెత్త బుట్టలు అందించి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా వుంచేటట్లు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు తమ ఇంటి పన్నులు చెల్లించాలని సూచించారు. 4,150 ఇళ్లకు 683 మందికి బుట్టలు అందజేశామని చెప్పారు. ఈఓ శివకుమార్ ఉన్నారు.

పిల్లలను సీజనల్ హాస్టల్లో చేర్పించండి

హొళగుంద: వలసలు వెళ్లకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను మీతో పాటు తీసుకెళ్లకుండా సీజనల్ హాస్టల్లో చేర్పించాలని సీఆర్పీలు లక్ష్మప్ప, తుకరాం, రేణుక కోరారు. బుధవారం హొన్నూరు కొట్టాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలు, వారి పిల్లలతో మాట్లాడి వారికి చదువు పట్ల అవగాహన కల్పించారు. వివిధ కారణాలతో విద్యార్థుల చదువులు మధ్యలో ఆగకూడదని ప్రభుత్వం సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసిందన్నారు. స్థానికంగా కల్పించే ఉపాధి పనులకు వెళ్తూ మీ పిల్లలను సీజనల్ హాస్టళ్లలో చేర్పించాలని సూచించారు. వాటిలో విద్యార్థులకు వసతి, నాణ్యమైన భోజనం, విద్యా అందిస్తున్నామని చెప్పారు.

పత్తికొండ వాసికి డాక్టరేట్ ప్రదానం



రాజేష్

పత్తికొండ(తుగ్గలి) : శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సోషియాలజీ విభాగ పరిశోధకుడు పత్తికొండకు చెందిన ఎం.రాజేష్‌కు యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. సోషియాలజీ విభాగ ఆచార్యులు జి.స్టాన్లీ జయకుమార్ పర్యవేక్షణలో «సోషల్ యాస్పెక్ట్స్ ఆఫ్ టెలిమెడిసిన్–ఎ స్టడీ ఇన్ చిత్తూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్» అనే సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. అందుకు గాను రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం.దామ్లానాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీహెచ్‌డీ పరిశోధనా కాలంలో భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) ఫెలోషిప్ పొందారు. ఆయన రాసిన వ్యాసాలు ప్రముఖ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందిన రాజేష్‌ను కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు.

విద్యతో ఉన్నత స్థానం

పత్తికొండ(తుగ్గలి) : విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం దక్కుతుందని ఎమ్మెల్యే శ్యాంకుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, దండల బదులు అభిమానులు ఇచ్చిన పుస్తకాలు, పెన్నులను బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే విద్యార్థులకు అందజేశారు. పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదవి ఉన్నత స్థానాలు చేరుకోవాలని సూచించారు. ఆడ పిల్లలు విద్యావంతులైతే సమాజం అభివృద్ధి వైపు పయనిస్తుందని చెప్పారు. ఎంఈఓలు తిమ్మారెడ్డి, రమేష్, హెచ్ఎం భ్రమరాంబ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

మద్దికెర : పశువులకు గర్భకోశ వ్యాధులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి కృష్ణానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పెరవలి గ్రామంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించి 110 పశువులకు టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ జీవాలకు నట్టల నివారణ మందులు తాపడం, కుక్కలకు రేబీస్ టీకాలు వేశామన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పురుషోత్తం చౌదరి, సిబ్బంది హరిత, భారతి పాల్గొన్నారు. నేడు హంప గ్రామంలో పశు వైద్యశిబిరం నిర్వహిస్తామని చెప్పారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి

కృష్ణగిరి: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వందశాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా అందరు కృషి చేయాలని ఎంపీడీఓ మోహన్‌కుమార్, జిల్లా వయోజన విద్య అధికారి రమణ సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వయోజన విద్య గ్రామ వలంటీర్లకు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో బుధవారం వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం మేటీరియల్ అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో చదువురాని 15 ఏళ్ల పైబడి వారిని ఇప్పటికే గుర్తించామన్నారు. మండలంలో మూడు వేల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు 320 మంది వలంటీర్లు కృషి చేస్తారని చెప్పారు. వెలుగు ఏపీఎం మహేశ్వరయ్య, సీసీ ఎల్లప్ప, పురుషోత్తం పాల్గొన్నారు.

దేవనకొండ: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని ఏపీఎం ఎం.నరసన్న వలంటీర్ టీచర్లకు సూచించారు. స్థానిక మండల మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవనంలో ఉల్లాస్‌లో భాగంగా బుధవారం మూడోరోజు రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వయోజనులకు సంబంధించి బుక్స్, వారి అటెండెన్స్, వలంటీర్ టీచర్లకు సంబంధించిన మార్గదర్శిని బుక్స్ పంపిణీ చేశారు.

ఆక్రమణలపై తహసీల్దార్ విచారణ

వెల్దుర్తి: స్థానిక 1వ వార్డులో ఆంజనేయస్వామి ఆలయ వెనుకవైపు, రామళ్లకోట వైపు గల వంక్కపై వంతెనను ఆనుకుని ఉన్న కాలువ స్థలం ఆక్రమణకు గురవుతోందని, రూములు కట్టేందుకు వంకను ఆక్రమిస్తున్నారంటూ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ బుధవారం విచారణ చేపట్టారు. మండల సర్వేయర్ హేమంత్ రెడ్డి, వీఆర్ఓతో కలిసి చుట్టపక్కల వారిని విచారించారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

మరీ ఇంత అధ్వానమా?

- ప్యాచ్ వర్క్ చేసిన 20 రోజులకు గుంతలు ప్రత్యక్షం



బిల్లేకల్లు గ్రామంలో ప్యాచ్ వర్క్ వేసిన దృశ్యం



20 రోజులకే తారు లేచిపోయి గుంత ప్రత్యక్షం

ఆస్పరి: రోడ్లపై గుంతలు పూడ్చాలని ప్యాచ్ వర్క్‌లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేయించింది. అయితే పనులు చేసిన 20 రోజులకే తారు లేచిపోవడం, కంకర తేలుతుండటంతో గుంతలు ప్రత్యక్షమవుతుండటంతో స్థానికులు, వాహనదారులు ఆశ్చర్యపోతున్నారు. ఇంత అధ్వానంగా పనులు చేస్తున్నారని మండిపడుతున్నారు. మండలంలోని బిల్లేకల్లు నుంచి చిన్నహోతూరు వరకు 20 కి.మీ. తారు రోడ్డుపై పడిన గుంతలు పూడ్చేందుకు మరమ్మతుల పేరుతో ప్రభుత్వం రూ. 15లక్షలు మంజూరు చేసింది. బిల్లేకల్లు గ్రామంలో గుంతలపై వేసిన తారు వేసిన 20 రోజులకే లేచి పోయి మళ్లీ గుంతలు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్అండ్‌బీ అధికారుల తీరుపై వాహనదారులు, మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అసంపూర్తిగా ప్యాచ్ వర్క్



సుళువాయి రోడ్డులో గుంతలను అలాగే వదిలేసిన దృశ్యం

హొళగుంద: హొళగుంద–సుళవాయి ఆర్అండ్‌బీ రోడ్డులో ప్యాచ్ వర్క్‌లు అసంపూర్తిగా వేసినట్లు వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. ఆలూరు నుంచి సుళవాయి మీదుగా హొళగుంద వరకు 22 కి.మీకు గాను రూ.10 లక్షలు ప్యాచ్ వర్క్‌కు నిధులు కేటాయించారు. అయితే హొళగుంద సమీపంలో పెద్ద పెద్ద గుంతలను పూడ్చి అక్కడక్కడ కొన్ని చోట్లు కంకర, తారు వేయకుండా వదిలేశారు. అసంపూర్తిగా పనులు చేయడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

రోడ్డు ఇలా..వెళ్లేదెలా?



గుంతలు పడిన నల్లగుండ్ల రోడ్డు

తుగ్గలి : మండలంలోని మారెల్ల నుంచి నల్లగుండ్ల వెళ్లే బీటీ రోడ్డు గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై చాలాచోట్ల కంకరతేలి గుంతలు పడిన కారణంగా వాహనదారులు అదుపుతప్పి కింద పడి గాయాలపాలవుతున్నారు. ఇలా రోజుకు రెండు మూడు ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నా ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదోనని వారు పేర్కొంటున్నారు.

అలా వదిలేశారు.. ఇలా పాడైంది!



కృష్ణగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ కార్యాలయం వద్ద పాడైన ట్రాక్టర్

ప్రాథమిక సహకార సంఘంలోని రైతులకు తక్కువ ధరకే యాంత్రీకరణ సేవలు అందించేందుకు పదేళ్ల కిందట ట్రాక్టర్‌తో పాటు విత్తన గొర్రు అందించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాన్ని వినియోగించకపోవడంతో పూర్తిగా తుప్పు పట్టిపోయింది. తెచ్చినప్పటి నుంచి అలా వదిలేయడంతో ట్రాక్టర్‌లోని ఖరీదైన పరికరాలను సైతం ఎత్తుకెళ్లారు. ప్రభుత్వ ఆశయానికి ఇక్కడి అధికారులు తూట్లు పొడవటంతో పాటు లక్షల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– కృష్ణగిరి

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



ఆక్రమణకు గురైన ఆలూరు చెరువు మ్యాప్‌ను పరిశీలిస్తున్న పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్

ఆలూరు : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ హెచ్చరించారు. వారం క్రితం ఆలూరు చెరువులో కొందరు వ్యక్తులు రాళ్లు పాతిన ఘటన వెలుగులోకి రావడంతో బుధవారం ఆయన తహసీల్దార్ గోవింద్ సింగ్‌తో కలిసి చెరువును పరిశీలించారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా మైనర్ ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు పంపిస్తామన్నారు. చెరువు చుట్టూ కంచె వేసి హద్దులు ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. సర్వే నంబర్ 748లో 155 ఎకరాల్లో ఆలూరు చెరువు భూమి ఉందని ఇందులో 50 సెంట్ల భూమిని కొందరు రాళ్లు పాతి ఆక్రమించుకోగా.. నాలుగు రోజుల క్రితం మైనర్ ఇరిగేషన్ అధికారుల సమక్షంలో రాళ్లను తొలగించినట్లు రెవెన్యూ అధికారులు ఆర్డీఓకు వివరించారు. మండల సర్వేయర్ అరుణ జ్యోతి, వీఆర్వో మహేంద్ర, సచివాలయ సర్వేయర్లు, సిబ్బంది ఉన్నారు.

గోడౌన్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

వెల్దుర్తి: అనుమతులు లేకుండా పొగాకు గోడౌన్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, నష్టపోతున్న పొగాకు రైతులకు న్యాయం చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి టి కృష్ణ, అనుబంధ సంఘాల ప్రతినిధులతో కలిసి చెరుకులపాడు క్రాస్ రోడ్డు, బ్రహ్మగుండం క్రాస్ రోడ్డుల్లో పొగాకు కొనుగోలుదారులు ఏర్పాటు చేసుకున్న గోడౌన్లను బుధవారం తనిఖీ చేశారు. పంచాయతీ, ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతులు లేకుండా రూ.లక్షల విలువైన పొగాకును ఎలా నిల్వ చేస్తారని నిర్వాహకులను ప్రశ్నించారు. అంతేకాకుండా మండలంలోని రైతులకు గిట్టుబాటు ధర ఇస్తామని నమ్మబలికి, చివరకు వివిధ రకాల కొర్రీలతో తక్కువ ధరకు కొనుగులు ఎంతవరకు సమంజసమని వారిని నిలదీశారు. రైతులకు తగు న్యాయం జరిగేవరకు పోరాడతామని చెప్పారు. చిలిపి కృష్ణ, చిన్నమాదులు, శివుడు, బజారప్ప పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

ఆలూరు: విద్యార్థులను తీర్చిదిద్ది, ఉత్తమ ఫలితాలను సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని అరికెర గ్రామంలోని అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ మనోరాజు సూచించారు. బుధవారం పాఠశాలలో అధ్యాపకులతో సమావేశమైయ్యారు. ఆయన మాట్లాడుతూ త్వరలో 6వ తరగతి ప్రవేశ పరీక్షల తేదీలను సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ప్రకటిస్తారన్నారు. మొత్తం 80 సీట్లకుగాను 60 ఎస్సీలు, 10 బీసీ–సీలకు 5 ఎస్టీలు, 1 ఓసీ, 4 బీసీలతో ఖాళీలను భర్తీ చేస్తారని చెప్పారు. ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేశారని, త్వరలో ఎమ్మెల్యేతో ప్రారంభిజేస్తామని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

పత్తికొండ(తుగ్గలి)/ఆలూరు : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పత్తికొండ,ఆలూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు విడుదలయ్యాయి.

అనుబంధ విభాగం	అధ్యక్షులు
యూత్ వింగ్	ఎస్.అశోక్‌కుమార్ రెడ్డి
మహిళా విభాగం	కేఈ సుభాషిణి
రైతు విభాగం	కె. పక్కీరప్ప
బీసీ సెల్	పి. శ్రీరాములు
ఎస్‌సీ సెల్	ఎం. నారాయణదాసు
ఎస్టీ సెల్	ఆర్. భీమానాయక్
మైనార్టీ సెల్	ఎన్. ఖలీల్
క్రిస్టియన్ మైనార్టీ సెల్	ఎం. దేవదానం
విద్యార్థి	ఎం. రాజశేఖర్
పంచాయతీరాజ్	ఎం.శ్రీరాంరెడ్డి
ఆర్టీఐ	డి.నవీన్‌కుమార్
వలంటీర్స్	కె.రామకృష్ణ
గ్రీవెన్స్	బి.ఆంజనేయులు
వాణిజ్య	డి.పవన్‌కుమార్
వీవర్స్	ఎం.నరసింహులు
వైఎస్సార్‌టీయూసీ	ఎస్.వెంకటకృష్ణారెడ్డి
అంగన్‌వాడీ	బి.సుహాసిని
లీగల్ సెల్	కె.నరసింహయ్య
కల్చరల్	కె.మధుయాదవ్
సోషల్ మీడియా	జీఎస్ ఎండీ ఆరిఫ్
ఐటీ	ఎం.చంద్రశేఖరరెడ్డి
దివ్యాంగుల	బి.వీరాంజనేయులు
డాక్టర్స్	కె.వెంకటరామిరెడ్డి
పబ్లిసిటీ	ఎస్.కృష్ణమూర్తి
ఇంటలెక్చువల్ ఫోరం	డి. శ్రీనివాసులు
బూత్ కమిటీలు	జి. తిరుపాల్‌యాదవ్

ఆలూరు నియోజకవర్గం..

అనుబంధ విభాగం	అధ్యక్షులు
యూత్	డి. అశోక్
మహిళావిభాగం	హెచ్.యశోధాదేవి.
రైతువిభాగం	బి. ప్రభాకర్‌రెడ్డి
బీసీ	హెచ్.గోవిందు
ఎస్సీ	డి.రాంగోపాల్
ఎస్టీ	జి.మంజూనాథ్‌నాయక్
మైనార్టీ	కె.నర్సర్‌ఖాన్
క్రిస్టియన్ మైనార్టీ	వి.తిక్కస్వామి
విద్యార్థి	డి.రాజు
పంచాయతీరాజ్	ఎం.అరుణకుమార్
ఆర్‌టీఐ	బోయ సోమశేఖర్
వలంటీర్	చాకలి శంకరప్ప
గ్రీవెన్స్	బి. ఉదయ్‌కిరణ్
వాణిజ్యం	బాలయ్యశెట్టి
వీవర్స్	ఎం.ఆంజనేయులు
వైఎస్సార్‌టీయుసీ	సీ.వి .గంగాధర్‌గౌడు
అంగన్‌వాడీ	బోయ మంగమ్మ
లీగల్	బి.లక్ష్మీకాంత్
కల్చరల్	బి.లక్ష్మన్నయాదవ్
సోషియల్	కె.మౌనేష్
ఐటీ	బి.వరుణ్‌కుమార్
దివ్యాంగుల	జె.వీరేష్
డాక్టర్స్	ఎన్.రామచంద్ర
ఇంటలెక్చువల్ ,ఫోరం వింగ్	బి.శ్రీనివాసులు
బూత్‌కమిటీ వింగ్	ఆర్ .లోక్‌నాథ్
పబ్లిసిటీవింగ్	ఎస్.రాజారెడ్డి

30న ఆరాధనోత్సవాలు



తంగరడోణలో వెలసిన చింతమునిస్వామి, నల్లారెడ్డి స్వామి

ఆస్పరి: మండలంలోని తంగరడోణ గ్రామంలో వెలసిన చింతలమునిస్వామి, నల్లారెడ్డి స్వాముల 35వ ఆరాధనోత్సవాలు ఈనెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు సర్పంచ్ శంకరమ్మ, గ్రామ పెద్దలు బుధవారం తెలిపారు. ఆలయాల్లో స్వామి వారికి గంగ, ఆకుపూజ, మంగళహారతులు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

అంతర్రాష్ట్ర భజన పోటీలు..

మండలం తంగరడోణలో గ్రామంలో చింతలముని స్వామి, నల్లారెడ్డి స్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా ఈనెల 30న అంతర్రాష్ట్ర (ఆంధ్ర, తెలంగాణ) భజన పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భజన పోటీల్లో గెలుపొందిన వారికి వరుసగా..రూ.25వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.11వేలు, రూ.10వేలు, రూ.9వేలు, రూ. 8వేలు, రూ.6వేలు, రూ.5వేలు, రూ.3వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. భజన పోటీల్లో పాల్గొనే వారు రూ.400 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. వివరాలకు సెల్: 9849281708,9000371857 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయండి

హొళగుంద: మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా బుధవారం డిమాండ్ చేశారు. తాత్కాలిక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నా సరైన సమాచారం లేక ప్రజలు సరిగా వినియోగించుకోలేకపోతున్నారన్నారు. వాటిలో కూడా కేవలం అంగన్‌వాడీ విద్యార్థులకు మాత్రమే అవకాశం ఇస్తుండడంతో గ్రామస్తులకు సేవలు అందడం లేదన్నారు. ఎంపీడీఓ కార్యాలయం, సచివాలయాల్లో రెండు, మూడు నెలలకో సారి కేవలం నాలుగైదు రోజులు మాత్రమే శిబిరం పెడుతున్నా ప్రజలకు సమాచారం ఉండటం లేదు. ప్రత్యేక శిబిరాల్లో కూడా సర్వర్ పనిచేయకపోవడం, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా ఆధార్ అప్‌డేట్, న్యూ ఎంట్రీలు ఇతర సమస్యలను పరిష్కారం కాకా చాలా ఇబ్బందులు పడ్తుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆదోని, ఆలూరుకు వెళ్తున్నారని చెప్పారు. అధికారులు స్పందించి హొళగుందలో శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

సీసీ రోడ్డు ప్రారంభం

తుగ్గలి : పగిడిరాయి–కలచట్ల మెయిన్ రోడ్డు నుంచి హుసేనాపురం వరకు వేసిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ బుధవారం ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.92 లక్షలతో కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మించారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయం, చెత్త సంపద కేంద్రం తనిఖీ

వెల్దుర్తి: మండలంలోని పుల్లగుమ్మి గ్రామ సచివాలయం, గ్రామంలోని ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను ఈఓఆర్డీ రవికిశోర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి పొడి, తడి చెత్తను సేకరించి సంపద సృష్టించడాన్ని వేగవంతం చేయాలన్నారు. షెడ్‌లో కొనసాగుతున్న వర్మీ కంపోస్టు తయారీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సచివాలయంలో రికార్డులు పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన సర్వేల లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి రెహమత్ బాషా ఉన్నారు.

జాబ్‌కార్డు ఉన్నవారందరికీ పనులు కల్పించాలి

దేవనకొండ: గ్రామాల్లో జాబ్‌కార్డులు ఉన్న వారందరికీ ఉపాధి పనులు కల్పించాలని, వలసలు వెళ్లకుండా ఉపాధి పనులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓ గౌరీదేవి అన్నారు. బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ కూలీలు వలసలు వెళ్లడం వల్ల అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. పిల్లలు నిరక్షరాస్యులు కావడానికి కారణమవుతుందని చెప్పారు. ప్రతి వేతనదారునితో కొలతల ప్రకారం పని చేయించి రూ.300 కూలి లభించేలా చేయాలని సూచించారు. 50 మందితో ఓ శ్రమ శక్తి సంఘాలు (ఎస్ఎస్ఎస్ గ్రూప్స్) ఏర్పాటు ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని కోరారు.

తాగునీటి ఎద్దడి తలెత్తనీయొద్దు

కృష్ణగిరి: వచ్చే ఆరు నెలల్లో ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ మోహన్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో నీటి సమస్యలను గుర్తించి సరి చేయాలన్నారు. ప్రతి వ్యక్తికి రోజుకు 55 లీటర్ల నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బోర్లు, చేతి పంపులను పరిశీలించి మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే తాగునీటి క్లోరినేషన్, ట్యాంకులను శుభ్రపరిచిన తేదీని తప్పక రాయాలని చెప్పారు. ఈఓఆర్డీ చిన్న లచ్చప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరినాథ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కృష్ణగిరి సబ్‌స్టేషన్‌లో నిరుపయోగంగా ఉన్న నూతన ట్రాన్స్‌ఫార్మర్లు

కార్యాలయం దాటితే ఒట్టు!

- వైఎస్సార్‌సీపీ హయాంలో మంజూరైనా.. రైతులకు కేటాయించని ట్రాన్స్‌ఫార్మర్లు
- విద్యుత్ కనెక్షన్ల కోసం అన్నదాతల ఎదురుచూపు
- ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు అవసరమైన కండక్టర్ వైర్ అందజేయని ప్రభుత్వం

కృష్ణగిరి: వర్షాలు సక్రమంగా లేకపోవడంతో బోర్ల ద్వారా పంటలు సాగు చేసుకోవాలనుకున్న రైతులకు కూటమి ప్రభుత్వం సహకరించడం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేసి అన్నదాతలను ఆదుకుంది. అయితే ఎన్నికల ముందు వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లకు ఇప్పటి వరకు కండక్టర్ వైర్ సరఫరా చేయకపోవడంతో దాదాపుగా 80 ట్రాన్స్‌ఫార్మర్లలకు పైగా సబ్‌స్టేషన్‌లో నిరుపయోగంగా ఉండిపోయాయి. దీంతో దాదాపు ఏడాదిగా వందల మంది రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఎదురుచూస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నా అందుకు సంబంధించిన మెటీరియల్ ఇటీవల వచ్చాయని, కానీ కండక్టర్ వైర్ లేకపోవడంతో రైతుల పొలాల్లో ఏర్పాటు చేయడం లేదని విద్యుత్ అధికారులు తెలిపారు.

ఘనంగా దేవమ్మవ్వ, మారెమ్మవ్వ కుంభోత్సవం



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విరూపాక్షి, శశికళ

హాలహర్వి: మండలంలోని మెదేహాల్ గ్రామంలో బుధవారం మారెమ్మవ్వ, దేవమ్మల కుంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు మేళతాళాల నడుమ కుంభాలతో ఆలయానికి ఊరేగింపుగా చేరుకుని అమ్మవార్లకు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రాకతో ఆలయాల ప్రాంగణాలు కిటకిటలాడాయి.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

కుంభోత్సవ కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే బి.విరూపాక్షి, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె.గిరి, జిల్లా కార్యదర్శి హర్దగేరి శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుకు వీరికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నాయకులు నల్లన్న, ప్రశాంత్, మండల యూత్ అధ్యక్షులు గంగాధర, సర్పంచ్ ఉమాదేవి, ఎంపీటీసీ గోపాల్, నాయకులు సురేంద్రనాథ్, పటేల్, తిప్పారెడ్డి, ప్రహ్లాదరెడ్డి, నారాయణ, చిప్పగిరి ఎంపీపీ మారయ్య, వీరేశప్ప, సుంకన్న, దిబ్బలంక బసవరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐ చంద్ర ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

హాస్టళ్ల మరమ్మతులకు నిధుల మంజూరు



కంబాలపాడు ఎస్సీ హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు

కృష్ణగిరి: ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు కావడమే కాకుండా టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని, తర్వలో పనులు ప్రారంభిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని కంబాలపాడు, ఎరుకలచెర్వు గ్రామాల్లోని ఎస్సీ హాస్టళ్లను బుధవారం ఆయన పరిశీలించారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు కాగా ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ కింద ఆరు హాస్టళ్లకు దాదాపుగా రూ.2 కోట్లు మంజూరయ్యాయన్నారు. మండలంలోని కంబాలపాడు హాస్టల్‌కు రూ.92.33 లక్షలు, ఎరుకలచెర్వు హాస్టల్‌కు రూ.37.60 లక్షలతో పనులు చేపడతామని చెప్పారు. పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. డీఈ మహబూబ్‌ఖాన్, ఏఈ హరినాథ్, వార్డెన్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

బాధితులను ఆదుకోవాలి

హొళగుంద: రాయచూరు జిల్లా సింధనూరు తాలూకా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంత్రాలయం వేద పాఠశాల విద్యార్థులు, డ్రైవర్ కుటుంబాలను ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు.



పగిడిరాయిలో అంకాలమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,



బోనం తీసుకెళ్తున్న భక్తులు

వైభవంగా బోనాల సమర్పణ

తుగ్గలి : మండలంలోని పగిడిరాయిలో అంకాలమ్మ, గుండమయ్య, గుండమ్మ ఊరి దేవరను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. బుధవారం వేకువజాము నుంచే గ్రామ దేవతలకు మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి మహిళలు బోనాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. బంధుమిత్రుల రాకతో గ్రామం కిక్కిరిసింది. పత్తికొండ, ఆదోని ఎమ్మెల్యేలు కేఈ శ్యాం కుమార్, పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,లక్కసాగరం లక్ష్మీరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు.